بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hazrat Khalifatul Masih V, 03.01.2025 (Telugu)**

# వక్ఫే జదీద్ 67వ సం॥లో జమాఅత్ సభ్యులు సమర్పించిన ధన త్యాగాల ప్రస్తావన 68వ వార్షిక ప్రారంభోత్సవ ప్రకటన

**హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 03.01.2025 తేదీన - మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్, టిల్‌ఫోర్డ్, లండన్, ఇంగ్లాండ్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము**

أَشْهَدُ أَنْ لَا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيْكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُوْلُهُ أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ. بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ. اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ. الرَّحْمٰنِ الرَّحِيْمِ. مٰلِكِ يَوْمِ الدِّيْنِ. اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ. اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ. صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ.

---

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఆలె ఇమ్రాన్ అధ్యాయపు 93వ సూక్తిని పఠించిన తర్వాత దాని అనువాదమిట్లు వినిపించిరి. మీకు అత్యంత ప్రీతికరమైన దానిని మీరు ధర్మమార్గమున వినియోగించనంత వరకు పరిపూర్ణముగా ధార్మికులు గాలేరు. మీరేది వినియోగించినను అల్లాహ్ దానిని బాగుగా ఎరుగును.

అనంతరం ఇట్లు ఉపదేశించారు. అల్లాహ్ తఆలా మార్గంను అన్వేషిస్తున్న నిజమైన విశ్వాసి అల్లాహ్ తఆలా సామీప్యంను పొందు మార్గాలను అన్వేషించవలెను. అల్లాహ్ తఆలా మార్గంలో ధన వినియోగంను కూడ దేవుడు ఒక పుణ్యంగా నిర్ధారించెను. ఈ సూక్తిలో కూడ ఇదే అంశం గలదు. అనగా మీరు ఇష్టపడుతున్న ధనంను అల్లాహ్ తఆలా మార్గంలో వినియోగించినచో ఇది ఒక గొప్ప పుణ్యమగును. ప్రతి సత్కార్యంనకు నిస్సందేహంగా అల్లాహ్ తఆలా ప్రతిఫలమిచ్చును. కాని మానవునికి ధనంతో ప్రేమ ఉన్నందున ఇటు వైపు ప్రత్యేకంగా సూచించబడెను.

హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం ఈ సూక్తి గురించి ఇట్లు ఉపదేశించారు. ధనంను ప్రేమించకూడదు. అల్లాహ్ తఆలా ఇట్లు ఆదేశించెను. మీకు అత్యంత ప్రీతికరమైన దానిని మీరు ధర్మమార్గమున వినియోగించనంత వరకు పరిపూర్ణముగా ధార్మికులు గాలేరు. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలంతో ఈ కాలంను పోల్చినప్పుడు బాధ కలుగుతుంది. ఎందుకనగా ప్రాణంను మించిన ప్రియమైన వస్తువు మరొకటి లేదు. ఆ కాలంలో ప్రాణమే సమర్పించవలసి వచ్చేది. మీ వలె వారికి కూడ భార్యా, పిల్లలు ఉండేవారు. ప్రాణం అందరికి ప్రియమైనదే. కాని అవకాశం లభించినచో దైవ మార్గంలో ప్రాణ త్యాగం చేయాలని వారు ఆశించేవారు. హుజూరె అన్వర్ ఇట్లనిరి. పనికిరాని, అనవసర వస్తువులను ఖర్చు చేసి మానవుడు సత్కార్యంను ప్రకటించుకోలేడు. పుణ్యపు ద్వారం చాలా ఇరుకుగా ఉంది. కావున అనవసర వస్తువులను ఖర్చు చేసి ఎవ్వరు ఇందులో ప్రవేశించ లేరని గుర్తుంచుకోండి. ఎందుకనగా స్పష్టమైన సూత్రం لَنْ تَنَالُوا الْبِرَّ حَتّٰى تُنْفِقُوْا مِمَّا تُحِبُّوْنَ అనగా మీకు అత్యంత ప్రీతికరమైన దానిని మీరు ధర్మమార్గమున వినియోగించనంత వరకు పరిపూర్ణముగా ధార్మికులు

గాలేరు. వారు అలైహిస్సలాం ఇట్లనిరి. గౌరవనీయ అనుచరులు రిజ్వానుల్లాహ్ అలైహిమ్ ఉచితంగానే ఈ స్థాయికి చేరుకున్నారా? ప్రాపంచిక బిరుదులను పొందుటకు ఎన్నో ఖర్చులు, బాధలను భరించవలసి ఉంటుంది! అప్పుడు గాని ఒక చిన్నపాటి బిరుదు లభిస్తుంది. దానితో కూడ మనసుకు తృప్తి, మనశ్శాంతి కలుగదు. మనసుకు తృప్తి, మనశ్శాంతి, దయామయుడైన దేవుని ప్రీతికి సంకేతమైన బిరుదు సులభంగా ఉచితంగానే లభిస్తుందా? ఇట్లనిరి. దేవుణ్ణి ఎవరు మోసం చేయలేరు. దైవ ప్రీతిని పొందుటకు ఇబ్బందిని లెక్క చేయనివారికి శుభాకాంక్షలు. ఎందుకనగా ఈ తాత్కాలిక బాధ తర్వాత విశ్వాసికి శాశ్వత ఆనందం, తరగని విశ్రాంతి లభిస్తుంది. ప్రపంచంలో మానవుడు ధనంను చాలా ప్రేమిస్తాడు. అందుకే ఎవరైనా స్వప్నంలో తన కాలేయం తీసి మరొకరికి ఇచ్చినచో దాని అర్థం ధనం అగునని స్వప్న వివరణలో వ్రాయబడెను. .

అత్యంత ప్రీతికరమైన దానిని ఖర్చు చేసినప్పుడే నిజమైన పుణ్యం లభిస్తుందనే రహస్యంను నేడు అహ్మదియ్య జమాఅత్ సభ్యులు అర్థం చేసుకున్నారు. నిశ్చయంగా హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం శిక్షణ ప్రభావం వల్లనే అనుచరులు రిజ్వానుల్లాహ్ అలైహిమ్ స్థాపించిన ప్రామాణాలను నేటి వరకు మనం చూస్తూనే ఉన్నాం. అనంతరం ప్రతి ఉత్తరాధికారి హయాంలో ఈ త్యాగాలను మనం చూస్తు వస్తున్నాం. నేటి వరకు ఇవే త్యాగాలు మనకు కనిపిస్తున్నాయి.

హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం ఇట్లు ఉపదేశించారు. లోభితనం మరియు విశ్వాసం ఒక చోట ఉండలేవని నేను నిశ్చయంగా భావిస్తున్నాను......సభ్యులు అన్ని రకాలుగా ఈ సంస్థకు సేవలందించవలెను. ఆర్థికంగా కూడ సేవలందించుటలో అలసత్వం వహించకూడదు. చూడండి! చందాలు లేనిదే ప్రపంచంలో ఏ సంస్థ కొనసాగదు....సందేశహరులందరి కాలంలో చందాలు వసూలు చేయబడ్డాయి. కావున మన సంస్థ సభ్యులు ఈ విషయంను గుర్తుంచుకోవలెను. వీరు క్రమం తప్పకుండా ఒక్కొక్క పైసా కూడ సంవత్సరమంతా చెల్లించినచో చాలా అధికమగును.

ఈ విషయంను వివరిస్తు హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ అవ్వల్ (రజి) త్యాగాల గురించి హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం పలు పంక్తులను హుజూరె అన్వర్ ప్రస్తావించారు. ఒక సందర్భంన హుజూర్ అలైహిస్సలాంకు హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ అవ్వల్ (రజి) ఇట్లు వ్రాశారు. ఓ నా గురువు! యజమాని! నేనెంతో సత్యంతో వేడుకుంటున్నాను. నా ధనం, ఆస్తి పాస్తులన్ని ధర్మ ప్రచారంలో ఖర్చు అయినచో నేను సఫలమైనట్లు భావిస్తాను.

హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాని (రజి) వఖ్ఫె జదీద్, తహ్రీకె జదీద్ ఉద్యమాలను ప్రారంభించి నప్పుడు కొందరు నిరుపేదలు కొద్ది కొద్ది నగదును అందించారు. ఒకరు కోడిని తీసుకొని రాగా మరొకరు గుడ్డును మా వద్దకు తీసుకొచ్చి మా వద్ద ఉన్నదంతా సమర్పించామని చెప్పిరి. ఇదే క్రమంలో హుజూరె అన్వర్ హజ్రత్ ఖలీఫా రషీదుద్దీన్ (రజి) గారి ధన త్యాగాలను వివరించారు. ఇలాగే కొందరు అనుచరులు, సంస్థ పుణ్యాత్ముల కథనాలను ప్రవేశపెట్టిన తర్వాత ఇట్లనిరి. నేడు మనకు ఇటువంటి

సంఘటనలు లభిస్తున్నాయి. ఈ స్ఫూర్తి నేడు కూడ మనకు అహ్మదీయులలో కనిపిస్తుంది. అనంతరం హుజూరె అన్వర్ మార్షల్ ఐల్యాండ్, కాజకిస్తాన్, కేమరూన్, నైజర్, గేంబియా, తన్జానియా, చెక్ రిపబ్లిక్ మొదలగు దేశాల పలు వినమ్రపూర్వక త్యాగ సంఘటనలను ప్రస్తావించారు.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఇండియా నుండి అక్కడి ఇన్స్పెక్టర్ గారిట్లు వ్రాశారు. ఒక మిత్రుని చందా వఖ్ఫె జదీద్ 24 వేల రూపాయలుండెను. కొన్ని రోజులు మాత్రమే మిగిలి ఉండెను. వారి వద్ద కొంత నగదు ఉండెను. దానిని ఒక ముఖ్యమైప పని కొరకు చెల్లించవలసి ఉండెను. వారు అల్లాహ్ తఆలాపై నమ్మకం పెట్టుకొని ఆ నగదును చందాలో చెల్లించారు. రెండవ రోజే వ్యాపారంలో చిక్కుకొని ఉన్న ఒక భారీ నగదు వారికి అకస్మాత్తుగా లభించెను. ఒక రకంగా అల్లాహ్ తఆలా వారితో ఇట్లనెను. నువ్వు నా కొరకు ధన ప్రేమను వదులుకుంటున్నావు, స్వంత అవసరాలను లెక్క చేయడం లేదు, జమాఅత్ అవసరాలను పూర్తి చేయుటకు ప్రయత్నిస్తున్నావు, కనుక నేను నీకు సహకరిస్తాను. ఈ విధంగా అల్లాహ్ తఆలా సహకరిస్తాడు. జమాఅత్ ఖర్చులు అవుతున్నాయి, ప్రపంచ వ్యాప్తంగా మన ప్రచార కేంద్రాలున్నాయి, వఖ్ఫె జదీద్, తహ్రీకె జదీద్ చందాలు మాత్రమే పూర్తిగా కేంద్రానికి చేరుతాయి, ఈ ఖర్చులన్ని ఆయా చందాలతోనే పూర్తి అవుతున్నవి. అఫ్రీకా వాసులు కూడ చందాలు చెల్లిస్తున్నారు. కాని అక్కడ బీదరికం వలన అక్కడి మస్జిదులకు, ప్రచార కేంద్రాలను నడిపించుటకు నగదు అవసరం ఉంటుంది. అఫ్రీకాలో ప్రస్తుతం 7953 మస్జిదులు నిర్మించబడినవి, 306 మస్జిదులు ఇంకా నిర్మాణంలో ఉన్నాయి. 1860 ప్రచార కేంద్రాలు పని చేస్తున్నవి, నాలుగు వందల కేంద్ర ముబల్లిఘీన్లు, రెండు వేల కంటే అధిక ముఅల్లిమీన్లు పని చేస్తున్నారు. ఇదే విధంగా ఖాదియాన్, దక్షిణ అమెరికా, జజాయిర్ మొదలగు దేశాలలో నగదు ఖర్చు అవుతుంది. లిటరేచర్ ముద్రించుటకు, పంచి పెట్టుకు ఖర్చులు అవుతున్నాయి. ఈ ఖర్చులన్నిటిని అల్లాహ్ తఆలా తన కరుణతో పూర్తి చేస్తున్నాడు.

నేను నీకు ధనం అందిస్తానని హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాంకు అల్లాహ్ తఆలా చెప్పెను. ఆ వాగ్దానం మేరకు ధనం కూడ అందిస్తున్నాడు. దీనిని మనం సరియైన చోట ఖర్చు చేయుటకు అల్లాహ్ తఆలా జమాఅత్‌ను అనుగ్రహించుగాక! సరిగ్గా ఖర్చు చేయుటకు అల్లాహ్ తఆలా అనుగ్రహించుగాక! ఇందులో ఎన్నడు పొరపాటు జరగకూడదు. వఖ్ఫె జదీద్ గత వార్షిక నివేదికను వెల్లడిస్తు హుజూరె అన్వర్ ఇట్లనిరి. అల్లాహ్ తఆలా కృపానుసారం వఖ్ఫె జదీద్ 67వ సంవత్సరం ముగిసింది. ఈ సంవత్సరంలో అంతర్జాతీయ అహ్మదియ్య జమాఅత్ అల్లాహ్ తఆలా సన్నిధిలో ఒక కోటి 36 లక్షల 81 వేల పౌండ్లు అనగా సుమారు 14 మిలియన్ల రూపాయల ధన త్యాగం చేయు అనుగ్రహం పొందెను. గత సంవత్సరం కంటే ఈ వుసూలు 7 లక్షల 36 వేల పౌండ్లు అధికం. చందాదారుల సంఖ్య 15 లక్షల 51 వేలు. అల్ హందులిల్లాహ్.

వుసూలుపరంగా **ప్రపంచవ్యాప్తంగా మొదటి పది జమాఅత్‌లు:** ఇంగ్లాండ్, కెనడా, జర్మనీ, అమెరికా, భారత్, ఆస్ట్రేలియా, మిడిల్ ఈస్ట్‌లోని ఒక జమాఅత్, ఇండోనేషియా, మిడిల్ ఈస్ట్‌లోని ఒక

జమాఅత్, బెల్జియం. చందాదారులను పెంచుటలో ముందున్న జమాఅత్‌లు. పాకిస్తాన్, నైజేరియా, కేమరూన్, సీరాలియోన్, గేంబియా, కొంగూ బ్రాజీల్.

**భారత్‌లోని మొదటి పది రాష్ట్రాలు:** కేరళ, తమిళనాడు, జమ్ము కాశ్మీర్, కర్ణాటక, తెలంగాణ, ఒడిశా, పంజాబ్, పశ్చిమ బంగాల్, మహారాష్ట్ర, ఉత్తర ప్రదేశ్.

**భారత్‌లోని మొదటి పది జమాఅత్‌లు:** కోయంబత్తూర్, ఖాదియాన్, హైద్రాబద్, కాలీకట్, మంజేరీ, బెంగళూరు, మేలపాలయమ్, కోల్కత, కేరంగ్, కరులాయి.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. ధన త్యాగము చేసినవారందరి ధనం, కుటుంబంలో అల్లాహ్ తఆలా అంతులేని శుభములను కలిగించుగాక!

నూతన సంవత్సరం గురించి దుఆలకు పిలుపునిస్తు హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఈ 2025వ సంవత్సరం జమాఅత్ కొరకు శుభాలను అందించు సంవత్సరం అగుటకు దేఆ చేయండి. ప్రతి నష్టం నుండి అల్లాహ్ తఆలా జమాఅత్‌ను రక్షించుగాక! పాకిస్తాన్‌లో తీవ్రవాద సంస్థలు అన్ని రకాల హింసలకు పాల్పడుటకు ప్రయత్నిస్తుంటాయి. ఆ క్రూరులను అల్లాహ్ తఆలా త్వరగా శిక్షించుగాక! అహ్మదీయులను రక్షించుగాక! రబ్వా నగరంపై కూడ వీరి చూపు ఎప్పటికి ఉంటుంది. దానిని కూడ అల్లాహ్ తఆలా రక్షించుగాక! దురూద్ షరీఫ్‌తో పాటు మరికొన్ని దుఆల వైపు నేను కొంత కాలం క్రితం సూచించితిని. ఇదే విధంగా పాకిస్తాన్, బంగ్లాదేశ్, సీరియాతో పాటు అఫ్రీకాలోని కొన్ని దేశాలలో ప్రతి చోట అల్లాహ్ తఆలా అహ్మదీయులను స్వయంగా రక్షించుగాక! ఇందుకు ప్రతి అహ్మది తన కర్తవ్యంగా తాను స్వయంగా కూడ దుఆలు చేయవలెను. తమ దేశాల కొరకు కూడ, ప్రపంచ సాధారణ పరిస్థితులు, యుద్ధాల నేపథ్యంలో కూడ దుఆ చేయండి. అల్లాహ్ తఆలా దీని దుష్ప్రభావాల నుండి ప్రతి అమాయకన్ని, పీడితున్ని రక్షించుగాక!

వీరు నూతన వార్షికల వేడుకలను పెద్ద ఎత్తున నిర్వహిస్తుంటారు. కాని ప్రతి ఒక్కడు తన ఆనందాలను చూసుకుంటాడు. ఇతరుల బాధలను వీరు పట్టించుకోరు. బలమైన జాతులు,పేద జాతులపై, పీడిత ప్రజలపై వరుసగా హింసలకు పాల్పడుతున్నాయి. ఈ సంవత్సరంలో అల్లాహ్ తఆలా ఆయా బలమైన జాతులన్నిటి ప్రణాళికలను విఫలం చేయుగాక! దైవ ఏకత్వం ప్రపంచంలో ఏర్పడునట్లు మనం తిలకింతుముగాక! ఇందుకు అల్లాహ్ తఆలా మనందరిని అనుగ్రహించుగాక! (ఆమీన్)

اَلْحَمْدُ لِلّٰہِ نَحْمَدُہٗ وَنَسْتَعِیْنُہٗ وَنَسْتَغْفِرُہٗ وَنُؤْمِنُ بِہٖ وَنَتَوَکَّلُ عَلَیْہِ۔ وَنَعُوْذُ بِاللّٰہِ مِنْ شُرُوْرِ اَنْفُسِنَا وَمِنْ سَیِّئَاتِ اَعْمَالِنَا۔ مَنْ یَّھْدِہِ اللّٰہُ فَلَا مُضِلَّ لَہٗ وَمَنْ یُّضْلِلْہُ فَلَا ھَادِیَ لَہٗ۔ وَنَشْھَدُ اَنْ لَّآ اِلٰہَ اِلَّا اللّٰہُ وَنَشْھَدُ اَنَّ مُحَمَّدًا عَبْدُہٗ وَرَسُوْلُہٗ۔ عِبَادَ اللّٰہِ رَحِمَکُمُ اللّٰہ! اِنَّ اللّٰہَ یَاْمُرُ بِالْعَدْلِ وَالْاِحْسَانِ وَاِیْتَآءِ ذِی الْقُرْبٰی وَیَنْھٰی عَنِ الْفَحْشَآءِ وَالْمُنْکَرِ وَالْبَغْیِ۔ یَعِظُکُمْ لَعَلَّکُمْ تَذَکَّرُوْنَ۔ اُذْکُرُوا اللّٰہَ یَذْکُرْکُمْ وَادْعُوْہُ یَسْتَجِبْ لَکُمْ وَلَذِکْرُ اللّٰہِ اَکْبَرُ۔

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*